క్లుప్తంగా

రేపు శృంగవృక్షంలో మెగా వైద్య శిబిరం

పాలకోడేరు: శృంగవృక్షం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష కార్యదర్శులు అత్యం సూర్య ప్రకాశరావు, సోము రామకృష్ణ తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జరిగే ఈ శిబిరంలో హైదరాబాద్‌కు చెందిన ఏషియన్ వేరికోసిన్ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు కాళ్ల నరాలకు సంబంధించిన వ్యాధులకు రూ.4,500 విలువైన అల్ట్రా సౌండ్ పరీక్షలు ఉచితంగా చేస్తారని ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు.

ఉమా సోమేశ్వరునికి అభిషేకాలు

భీమవరం (ప్రకాశంచౌక్): స్థానిక గునుపూడి పంచారామ క్షేత్రం సోమేశ్వర జనార్ధన స్వామి వార్ల దేవస్థానంలో స్వామివారికి శుక్రవారం చిలుకుద్వాదశి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు చేశారు. ప్రధాన అర్చకుడు చేకూరి రామకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. సోమేశ్వర జనార్ధన స్వామి వార్ల దేవస్థానంలో కార్తీకమాసోత్సవాల్లో భాగంగా 11వ రోజు భక్తులు దర్శనముల ద్వారా రూ.15,450, పూజా రుసుముల ద్వారా రూ.700 కలిపి రూ.16,150 ఆదాయం వచ్చిందని ఈఓ డి.రామకృష్ణంరాజు తెలిపారు.

గ్రామకంఠం స్థల ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

భీమవరం అర్బన్: కొత్తపూసలమర్రులో గ్రామ కంఠం స్థలాన్ని ఆక్రమించుకుని విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి ఎం.సీతారామ్ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈమేరకు పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. తిరుమాని కామేశ్వరరావు, బస్వాని వెంకటేశ్వర్లు, మోకా సావిత్రి, టి. రాంబాబు పాల్గొన్నారు.

నెట్‌బాల్ పోటీలకు తోలేరు విద్యార్థులు

వీరవాసరం: జాతీయ స్థాయి పోటీలకు తోలేరు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు వి.శ్యామ్ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. నెట్‌బాల్ బాలికల విభాగంలో వాసంశెట్టి ఇందు, బాలుర విభాగంలో దుర్గ గణేష్ పవన్‌లు విద్యార్థులు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఎన్‌టీఆర్, కృష్ణా జిల్లా స్టెల్లా కళాశాల గ్రౌండ్లో జరిగిన పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడంతో జాతీయ స్థాయి విద్యార్థులను ఎంపిక చేశారని తెలిపారు.

చినకాపవరం ఘటనలో ఐదుగురి అరెస్టు

ఆకివీడు: మండలంలోని చినకాపవరం గ్రామంలో దళితులపై దాడి జరిగిన సంఘటన కేసులో ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై బి.నాగబాబు శుక్రవారం చెప్పారు. గ్రామానికి చెందిన పోతుల సుబ్బారావు, సనా సాయి కుమార్, కేశిరెడ్డి దుర్గా ప్రశాంత్, నాతిరెడ్డి ఉమా నాగ మహేశ్వరరావు, నరుకుల వెంకట సాయి దుర్గ లను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు చెప్పారు. ఇదే ఘటనలో గతంలో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన విషయం విదితమే. అయితే ఈ కేసులో మరో ఇద్దరి కోసం గాలిస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

కులగణన వాయిదా

ఉండి: మండలంలో ఈ నెల 27 నుంచి చేపట్టాల్సిన కులగణన వివిధ కారణాల వల్ల డిసెంబరు 10కి వాయిదా పడిందని ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎస్‌వీ భాస్కరరావు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

3 నుంచి వ్యవసాయ సదస్సు

ఉండి: డిసెంబర్ 3 నుంచి ఐదు వరకూ వరకు గుంటూరు లాం ఫారంలో ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయశాఖ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించే అగ్రిటెక్ వ్యవసాయ సదస్సులో రైతులు, యువ పారిశ్రామికవేత్తలు పాల్గొనాలని కేవీకే హెడ్ డాక్టర్ ఎస్.మల్లిఖార్జునరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూడు రోజుల పాటు నిర్వహించే ఈ సదస్సులో ఉద్యాన, మత్స్య,పశుసంవర్ధక శాఖలకు సంబంధించిన సాంకేతిక పద్ధతులు, వంగడాలు, యాంత్రిక పరికరాలతో పాటు వివిధ పంటల గురించి సాంకేతిక ప్రదర్శన ఏర్పాటు చేస్తారన్నారు.

టైల్స్ చోరీపై కేసు

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం టైల్స్ చోరీపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని నరసింహపురం గోడౌన్‌లో భద్రపరిచిన సుమారు రూ. 2 లక్షలు విలువ చేసే టైల్స్ ఈనెల 22న చోరీకి గురైనట్టు వ్యాపారి తటవర్తి చరణ్ తేజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై బి. మోహన్‌రావు తెలిపారు.

కనుల పండువగా శ్రీవారి తెప్పోత్సవం

కాళ్ల: కాళ్లకూరు గ్రామంలో ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం, క్షీరాబ్ధి(చిలుకు) ద్వాదశి సందర్భంగా శుక్రవారం రాత్రి కనుల పండువగా శ్రీవారికి తెప్పోత్సవం నిర్వహించారు. మేళతాళాలతో తొలుత స్వామి, అమ్మవార్లను శేష వాహనంపై పురవీధుల గుండా ఊరేగింపుగా పద్మావతి పుష్కరిణి వద్దకు తీసుకువచ్చి ప్రత్యేకంగా అలంకరించిన హంసవాహనంపై పూజలు నిర్వహించారు.

జగన్‌తోనే పేదల ఆర్థికాభివృద్ధి



కాళ్ల: బొండాడపేటలో పథకాలను వివరిస్తున్న నాయకులు



ఉండి: అర్థమూరులో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శ్రీహరినారాయణరాజు



భీమవరం(ప్రకాశం చౌక్): 2వ వార్డులో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

కాళ్ల: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదలంతా ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, జెడ్పీటీసీ పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, మండల కన్వీనర్ గణేశ్న రాంబాబు పేర్కొన్నారు. బొండాడ పేట గ్రామంలో సర్పంచ్ గొళ్ల వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆంధ్రాకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. గ్రామంలో నాలుగున్నరేళ్లలో జరిగిన అభివృద్ధి సంక్షేమానికి సంబంధించిన బోర్డును ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ప్రతి ఇంటికీ వెళ్లి రాష్ట్రానికి జగన్ ఎందుకు అవసరమో వివరించారు. ప్రజలకు అందిన సంక్షేమ లబ్ధి, గ్రామంలో నిర్వహించిన అభివృద్ధిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీపీ, జెడ్పీటీసీలు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందిస్తూ సీఎం జగన్ పేదల ఆర్థికాభివృద్ధికి పాటుపడుతున్నారని చెప్పారు. గ్రామంలో అమలవుతోన్న పథకాలను వివరించారు. జగనన్నను సీఎంగా, పీవీఎల్ నరసింహరాజును ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యనారాయణ, దంతులూరి కోటేశ్వరరాజు, పెనుమత్స రంగరాజు, పార్టీ శ్రేణులు, అధికారులు, వలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి జగన్ కావాలి

ఉండి: ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలంటే మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి కావాలని ఎంపీపీ ఇదంకూరి శ్రీహరినారాయణరాజు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు అన్నారు. శుక్రవారం ఉండి మండలం అర్థమూరు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ప్రారంభించారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీహరినారాయణరాజు, ఆంజనేయరాజు మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా అవినీతి లేని పాలనను ప్రజలకు అందించారని చెప్పారు. ప్రతి కుటుంబానికీ రూ.3 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు ఆర్థిక లబ్ధి చేకూరిందంటే అదంతా జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పమేనని వివరించారు. కార్యక్రమంలో గలావిల్లి ధనుంజయ, మాజీ ఎంపీటీసీ గానుబోయిన వెంకటేశ్వరరావు, జొన్నల వజ్రం, పోతుల ఆదాము, నూజెళ్ల రామంపండు, చిదరబోయిన రామేశ్వరరావు, గుండుబోయిన చంద్రరావు పాల్గొన్నారు.

పేదలకు అందుబాటులో విద్య, వైద్యం

భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరం 2వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత పార్టీ నాయకులు వార్డులో ర్యాలీ నిర్వహించి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఇంటింటికి వెళ్లి రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలో ప్రజలకు వివరించారు. అనంతరం జరిగిన సభలో వైఎస్సార్ సీపీ జిల్లా మహిళ అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, పార్టీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సంక్షేమ పాలన నూటికి నూరుశాతం అందించారన్నారు. పేదలకు విద్య, వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి పాలన అందించిన జగనన్ననే మళ్లీ రాష్ట్రానికి సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నట్టు చెప్పారు. భీమవరం పట్టణం అభివృద్ధికి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఏంతో కృషి చేస్తున్నారని వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి పాటుడుతున్న ఆయన పనితీరు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో కామన నాగేశ్వరరావు, కోడేయుగంధర్, రేవూరి గోగురాజు, పాలవెల్లి మంగ, రామిశెట్టి జయసూర్య, తోట రాము, గంటా సుందర్ కుమార్, కందికట్ల ఎడ్వర్డ్, పాలపర్తి జోనా, మానేపల్లి నాగేశ్వరరావు, నల్లం రాంబాబు, చెల్లబోయిన సూర్యప్రకాష్, మద్దుల కరుణాకర్, వేంద్ర దుర్గ, కానుబోయిన వెంకటరమణ, పార్టీ నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జగన్‌తోనే బలహీనవర్గాలకు మేలు

భీమవరం అర్బన్: బడుగు బలహీన వర్గాలకు పూర్తి స్థాయిలో మేలు జరిగేందుకు 2024లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలం అనాకోడేరు గ్రామంలో ఏఎంసీ మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ నరసింహరాజు, ఏడుకొండలు, మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ నియోజకవర్గంలో సుమారు 12 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారన్నారు. పట్టణంలో మూడుచోట్ల అండర్ టన్నెల్స్‌ను నిర్మించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారని తెలిపారు. 100 పడకల ఆస్పత్రి కోసం 4 ఎకరాల భూమిని కొనుగోలు చేసి ప్రభుత్వానికి ఇచ్చారన్నారు. భీమవరాన్ని జిల్లా కేంద్రంగా తీసుకువచ్చారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే శ్రీనివాస్‌కు ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ అల్లూరి రవికుమార్ రాజు, ఎంపీటీసీ మైనపు వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ ఇ.యోహోషువా, తానింకి బంగారయ్య, పెచ్చెట్టి సత్యనారాయణ, నంబూరి వెంకట కృష్ణంరాజు, సర్పంచ్‌లు కోళ్ల బాలకృష్ణ, చిల్లే వెంకటేష్, కలిదిండి ఫణిరాజు, కేతా నాగబాబు, జిల్లా కొండయ్య, కొట్టి కుటుంబరావు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి చేసిన జగన్

వీరవాసరం: బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గానాగ మల్లేశ్వరరావు (బాబు) తెలిపారు. శుక్రవారం అండలూరులో ఆంధ్రప్రదేశ్‌క జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా చేసుకోవాలని అన్నారు. అండలూరు సచివాలయం పరిధిలో సుమారు రూ.25 కోట్ల మేర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని వివరించారు. భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం పెద్ద ఎత్తున చేస్తున్నట్టు చెప్పారు. అనంతరం సచివాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ పాతగొలుసు భోగేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్‌కుమార్, పార్టీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, ఎంపీటీసీ బొల్లింపల్లి శ్రీను, గొలగాని సత్యనారాయణ పాల్గొన్నారు.

అభివృద్ధి పాలన సీఎం జగనే వల్లే సాధ్యం

ఆకివీడు: సమర్థవంతమైన సంక్షేమ, అభివృద్ధి పాలన కావాలంటే రాష్ట్రానికి మళ్లీ సీఎంగా జగనే రావాలని జెడ్పీటీసీ సభ్యుడుడ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను) చెప్పారు. మండలంలోని అప్పారావుపేట సచివాలయ పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయం వద్ద డిజిటల్ బోర్డును, అనంతరం వైఎస్సార్ సీపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జెడ్పీటీసీ మాట్లాడుతూ గ్రామంలో రూ.15 కోట్ల నుంచి రూ. 40 కోట్లకు పైగా అభివృద్ధి జరిగిందన్నారు. ఎంపీపీ కఠారి జయలక్ష్మీ, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు అన్యెం కృష్ణ, పార్టీ అప్పారావుపేట కన్వీనర్ జూపల్లి బాలు, సర్పంచ్ జూపల్లి సౌజన్య, ఉపసర్పంచ్ పోడూరి శ్రీనివాసరాజు, తరటావ సర్పంచ్ ప్రసాదరాజు, నాయకులు మల్లారెడ్డి ప్రభాకరరావు, మల్లారెడ్డి శ్రీనివాసరావు(బుజ్జి), అంబటి రమేష్, జేసీఏ కన్వీనర్ పుప్పాల పండు పాల్గొన్నారు.

గరగపర్రులో

పాలకోడేరు: సంక్షేమ పథకాల అమలులో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని గరగపర్రుఉప సర్పంచ్ తోకల సునీత సాల్మన్ రాజు అన్నారు. గరగపర్రులో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉప సర్పంచ్ తోకల సునీత సాల్మన్ రాజ్ పార్టీ జెండాను, సంక్షేమ పథకాల లబ్ధికి సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. గ్రామంలో తమ ప్రభుత్వం వచ్చాక సుమారు రూ.38 కోట్ల సంక్షేమ, అభివృద్ధి పథకాల లబ్ధిని చేకూర్చామన్నారు. ఎంపీటీసీ సభ్యులు షేక్ పాపా సాహెబ్, నాయకులు తమ్మిశెట్టి చిన్నబ్బులు, చింతలపాటి సూర్యనారాయణ రాజు, చింతలపాటి బలరామరాజు, తోకల సాల్మన్ రాజు, పిలిప్ పాల్గొన్నారు.



భీమవరం అర్బన్: అనాకోడేరులో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పేరిచర్ల



ఆకివీడు: అప్పారావు పేటలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు వేగేశ్న వెంకట్రాజు



పాలకోడేరు: గరగపర్రులో సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించిన నాయకులు



వీరవాసరం: అండలూరులో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి

ప్రణాళికాబద్ధంగా భీమవరం అభివృద్ధి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని ప్రజలు గుర్తించారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో 11, 12వ వార్డుల్లో రూ.66 లక్షల నిధులతో చేపట్టే సీసీ రోడ్లు, డ్రెయినేజీ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. గత నాలుగున్నరేళ్లలో భీమవరం పట్టణంలోని ప్రతి వార్డులోనూ రోడ్లు, డ్రెయిన్ ఇతర అభివృద్ధి పనులు నిర్వహించామన్నారు. భీమవరం పట్టణాన్ని ఒక ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. భవిష్యత్తులో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రస్తుతం అందిస్తున్న కోటి లీటర్ల మంచినీటి సామర్థ్యాన్ని పెంచుతున్నామని, అమృత పథకంలో నిర్మించిన మూడు రిజర్వాయర్లను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. రెండో విడతగా టిడ్కో గృహాలను లబ్దిదారులకు అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా నూతన పశ్చిమగోదావరి జిల్లాకు భీమవరం జిల్లా కేంద్రాన్ని తీసుకురావడంలో తనకు అన్ని విధాలుగా సహకరించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారం మరువలేనిదని తెలిపారు. భీమవరం పట్టణం విద్య, వైద్య, వాణిజ్య రంగాల్లో ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతూ కార్పొరేట్ స్థాయికి ఎదుగుతుందని అన్నారు. కరోనా వైరస్‌తోపాటు రాష్ట్ర ప్రజానీకాన్ని, రాష్ట్ర ఆదాయాన్ని అతలాకుతలం చేసినప్పటికీ రాజకీయాల్లో విశ్వసనీయత చాలా ముఖ్యమని భావించిన సీఎం జగన్ 2019 ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారని వివరించారు. రాజనన్న పాలను తిరిగి జగనన్న తీసుకొచ్చారని ప్రజలు గుర్తిచేసుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, ఎంఈ త్రినాథరావు, పార్టీ నాయకులు తోట భోగయ్య, కామన నాగేశ్వరరావు, నల్లం రాంబాబు, ఏఎస్ రాజు, యర్రంశెట్టి చందు, కందిగట్ల ఎడ్వర్డ్, వాసర్ల ప్రవీణ్, గంటా సుందర్ కుమార్, చెల్లబోయిన సూర్యప్రకాష్, దాయం ప్రకాష్, కొండేటి సుధాకర్, పోతుల శేఖర్, బొట్టు సునీల్, పోతుల యేసు రాజు, బొప్పల గ్రేస్, పాలపర్తి నిర్మల, గడ్డం షరిమల, సాల అశోక్ కుమార్, గుల్లంకి రాజు, నందమూరి ఆంజనేయులు, చింతాడ శ్రీనివాస్, కాట్రగడ్డ జయకర్, కట్రెడ్డి వెంకటేశ్వరరావు, తాటిపాక ఉదయ్, పోతుల నిరూప, గుల్లంకి వర్షిత్ కుమార్, మేడమాల రవికుమార్, పాలపర్తి జోనా మున్సిపల్ ఏఈలు పాల్గొన్నారు.

భక్తి మార్గమే సన్మార్గం



డీసీసీబీ చైర్మన్ పీవీఎల్‌ను, చైర్‌పర్సన్ జామి హైమావతిని సత్కరిస్తున్న దృశ్యం

ఆకివీడు: భక్తి మార్గమే సన్మార్గమని, యువత ఆధ్యాత్మిక భావాలతో ముందుకు వెళ్లాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు పిలుపునిచ్చారు. స్థానిక మాదివాడలోని శ్రీ కృష్ణ దేవ రాయయూత్ ఆధ్వర్యంలో 14వ దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా శుక్రవారం అఖండ అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో పీవీఎల్‌తో పాటు నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే రసూల్ బీబీలను సత్కరించారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, కౌన్సిలర్‌లు నిమ్మల నాగు, ఎండీ జక్కీ, నాయకులు కేశిరెడి మురళీ, అంబటి రమేష్, ఎస్కే హుస్సేన్ పాల్గొన్నారు.

విద్యా ప్రణాళికల తయారీపై శిక్షణ

భీమవరం: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో భీమవరం రూరల్, అర్బన్ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, జూనియర్ కళాశాలల యాజమాన్యాలకు పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, ఆవాస ప్రాంత విద్యా ప్రణాళికలపై శిక్షణ ఇచ్చారు. శిక్షణ కోర్స్ డైరెక్టర్లు, భీమవరం ఎంఈఓలు ఎస్ శ్రీనివాసరావు, వి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి ప్రణాళికలో ఖచ్చితమైన సమాచారం నమోదు చేయాలని, నిధుల అవసరాన్ని ప్రభుత్వానికి సమర్పించాలని, విద్యార్థుల వివరాలను యూ డైస్ ప్లస్‌లో ఆన్లైన్ చేయాలని అన్నారు. హెచ్‌ఎం రమణారావు, ఆనంద్, సీఆర్‌పీలు స్పందన, నాగలక్ష్మి, రమణ,

సొంతింటి కల నెరవేర్చిన సీఎం జగన్



కోపల్లెలో పైపులైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న పీవీఎల్

కాళ్ల: రాష్ట్ర ప్రజల సొంతింటి కల నెరవేర్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు పేర్కొన్నారు. కాళ్ల మండలం కోపల్లె గ్రామంలో జగనన్న కాలనీలో జలజీవన్ మిషన్ నిధులు రూ.34.23 లక్షలతో పైప్‌లైన్ విస్తరణ పనును ఆయన శుక్రవారం భూమి పూజ చేసి, ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ కోపల్లె గ్రామంలో జగనన్న కాలనీలో సుమారు 108 మందికి ఇళ్ల పట్టాలిచ్చారని, ఇప్పటికే 60 మంది ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశారని చెప్పారు. కాలనీకి రహదారి, పైపులైను ఏర్పాటు కూడా పూర్తి చేస్తున్నట్టు తెలిపారు. గతంలో ఏ ముఖ్యమంత్రి అయినా ఇన్ని సంక్షేమ పథకాలు, లేదా ఇంత పెద్ద ఎత్తున ఇళ్ల స్థలాలు ఇచ్చారా అని అడిగగడంతో ప్రజలు లేదని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రజల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్‌సీపీని గెలిపించుకొంటే ఉండి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. టీడీపీ, జనసేన పార్టీ నాయకులు అబద్ధాల హామీలు నమ్మొద్దని సూచించారు. జగన్ హయాంలో పథకాలు, ఇళ్ల స్థలాలు ఇస్తుంటే నియోజవర్గంలో టీడీపీ నాయకులు కంచాలు ఇచ్చుకుని తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, జెడ్పీటీసీ పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, కోపల్లె సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయ రామకృష్ణంరాజు, దంతులూరి కోటేశ్వరరాజు, మాజీ చైర్మన్ వేగేశ్న రవిరాజు, ఎంపీటీసీ లంక భవాని, రామారావు, బంగా ఆదాము, మన్నె నాగరాజు, వీరమల్లు బోసు, భాష, రంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

డీఎన్నార్‌లో రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం: డీఎన్నార్ కళాశాల ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటుచేసినట్టు ప్రిన్సిపాల్ బీఎస్ శాంతకుమారి తెలిపారు. ఈ శిబిరానికి ముఖ్యఅతితులుగా తహసీల్దార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు వై.రవికుమార్ హాజరై మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన ఆరోగ్యవంతమైన ప్రతి వ్యక్తీ రక్తదానం చేయవచ్చని, రక్తదానం ప్రాణదానంతో సమానమని వివరించారు. రక్తదానంతో రక్త ప్రసరణ మెరుగవుతోందని, ఎన్‌సీసీ కాడెట్లు ఇటువంటి సేవా కార్యక్రమాల్లో ముందుండటం అభినందనీయమని అన్నారు. కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు) మాట్లాడుతూ, ఎన్‌సీసీ కాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సామాజిక సేవల్లో పాల్గొనటం అభినందనీయమన్నారు. కళాశాల పాలకవర్గ ఉపాధ్యక్షుడు జి.పాండు రంగరాజు మాట్లాడుతూ రక్తదానం ప్రతి ఒక్కరూ చేయవచ్చని తెలిపారు. కళాశాల సంయుక్త కార్యదర్శి కె.రామకృష్ణం రాజు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో వివిధ సందర్భాల్లో 70 మందికి పైగా రక్తదానం చేశారని వెల్లడించారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కె.శివరామరాజు, పాలకవర్గ సభ్యులు పి.రామకృష్ణం రాజు, వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్‌జే సోమరాజు, ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ ఎ.వీరయ్య, సీనియర్ కాడెట్లు సీహెచ్ హేమసుందర్, ఎస్ సాయి ప్రసన్న, బి.లీలా శంకర్ పాల్గొన్నారు.

టెండరు కమ్ బహిరంగ వేలం ప్రకటన

[illegible]

ఉత్సాహంగా గడపగడపకు మన ప్రభుత్వం



అయిభీమవరంలోని వేద పాఠశాల వద్ద తమకు ప్రభుత్వ లబ్ధి అందుతుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్‌కు వివరిస్తున్న దృశ్యం

ఆకివీడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజా మద్దతు అనూహ్యంగా ఉందని, వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ 175కి 175 సీట్లు సాధించడం ఖాయమని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు చెప్పారు. మండలంలోని అయిభీమవరం గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటికీ వెళ్లి పథకాలు అందుతున్న తీరును వివరించారు. ఈ నేపథ్యంలో చాలా మంది తమకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా పథకాలు అందుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ గ్రామంలో డ్రెయిన్‌మంచినీటి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి అయిన వెంటనే రూ. 20 లక్షలు నిధుల్ని సీఎం జగన్ మంజూరు చేస్తారని చెప్పారు. ప్రాధాన్యతా క్రమంలో ఆయా ప్రాంతాల్లో పక్కా డ్రెయిన్ల నిర్మాణం చేపడతామన్నారు. మంచినీటి సమస్య పరిష్కారానికి ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణానికి టెండర్లు పిలుస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ గాలి సామ్రాజ్యం, జెడ్పీటీసీ సభ్యుడు వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను), ఏఎంసీ చైర్మన్ ఎస్కే రసూల్‌బీబీ, నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, వైస్‌చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అన్యెం కృష్ణ, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాలసీతారామయ్య, మండల బూత్ కమిటీ చైర్మన్ అంబటి రమేష్, మాజీ ఎంపీపీ గొట్టుముక్కల బాబ్జీరాజు, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షులు అల్లూరి సుబ్బరాజు, కనుమూరి రాంబాబు, తస్సేల్ రాజు, కమతం మహేష్, ఎల్.వీ. శ్రీనివాస్, పాగొల్లు రాజు, సచివాలయ కన్వీనర్ నంద్యాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.